సాక్షి మెదక్

శనివారం । 25 । ఫిబ్రవరి । 2023



సైబర్ దందా.. మారిన పంథా
సైబర్ నేరగాళ్లు పంథా మార్చి దోపిడీకి తెగబడుతున్నారు. మెసేజ్‌లు, వెబ్‌లింక్‌లు పంపిస్తూ అకౌంట్లలోని సొమ్మును లూటీ చేస్తున్నారు. 8లో



మద్యం మత్తులో స్తంభం ఎక్కి..
మద్యం మత్తులో ఓ యువకుడు విద్యుత్ స్తంభం ఎక్కాడు. విద్యుదాఘాతంతో తీవ్రగాయాలై కిందపడ్డాడు. ఆస్పత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. 8లో



వ్యక్తి అనుమానాస్పద మృతి
నార్సింగి మండలం శేరిపల్లిలో ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. ఇది హత్యేనని ఆరోపిస్తూ మృతుడి కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. 8లో

న్యూస్‌రీల్

స్మార్ట్‌ఫోన్లకు దూరంగా ఉండాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న మల్లయ్య

చిలప్‌చెడ్(నర్సాపూర్): విద్యార్థులు స్మార్ట్‌ఫోన్లకు దూరంగా ఉండి చదువుపై దృష్టి పెట్టాలని జిల్లా షీటీం ఇన్‌చార్జి మల్లయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని గౌతాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలికలకు, మహిళలకు షీటీం అండగా ఉంటుందన్నారు. ఫోన్‌లో అనవసర లింక్‌లను క్లిక్ చేసి సైబర్ మోసగాళ్ల వలలో పడొద్దని సూచించారు. అనంతరం పాఠశాల షీటీంను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎస్‌ఐ మహ్మద్‌గౌస్, షీటీం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నిరంకుశ పాలనతో ప్రజల ఇబ్బందులు



మాట్లాడుతున్న జనార్దన్‌రెడ్డి

రామాయంపేట(మెదక్): బీఆర్‌ఎస్ నిరంకుశ పాలనలో ప్రతి గ్రామంలో మద్యం అమ్మకాలు పెరిగిపోయి ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నందు జనార్దన్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం మండలంలోని దామచెరువులో నిర్వహించిన ప్రజాగోస- బీజేపీ భరోసా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏ గ్రామంలో చూసినా రాత్రి, పగలు తేడా లేకుండా మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో అవినీతిపాలన కొనసాగుతుందని.. హామీల పేరిట ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. దళితబంధు పేరిట మరోసారి దళితులను ప్రభుత్వం మోసగించిందని విమర్శించారు. సమావేశంలో పార్టీ జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దిలీప్‌కుమార్, పట్టణ అధ్యక్షుడు శంకర్‌గౌడ్, సీనియర్ నాయకులు శంకర్, నాగరాజు, అశోక్, రంజిత్, హరీశ్, వినయ్, మధు, కనకయ్య, సాయి, తదితరులు పాల్గొన్నారు.

రామాయంపేట బల్దియా బడ్జెట్ రూ. 3.7 కోట్లు



సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, మున్సిపల్ చైర్మన్

రామాయంపేట(మెదక్): రామాయంపేట మున్సిపాలిటీలో శుక్రవారం 2023–24 సంవత్సరానికి గానూ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టగా.. సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఏడాదికి గానూ మొత్తం రూ.3.7 కోట్ల మేర ఆదాయానికి గానూ రూ.3.01 లక్ష ఖర్చు కింద చూపారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఉమాదేవి, మేనేజర్ శ్రీనివాస్, వైస్‌చైర్మన్ పుట్టి విజయలక్ష్మి, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

'కంటి వెలుగు' శిబిరం తనిఖీ

మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ తనిఖీ చేశారు. ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని సిబ్బందికి సూచించారు. ప్రజలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రావణి, సునంద, తదితరులు పాల్గొన్నారు.

రేపు జిల్లాకు మంత్రి హరీశ్‌రావు రాక

మెదక్ కలెక్టరేట్: రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు ఈనెల 26వ తేదీన వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు మెదక్ వస్తున్నారని కలెక్టర్ రాజర్షిషా శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు మంత్రి మెదక్ పట్టణం చేరుకొని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన క్రిటికల్ కేర్ యూనిట్‌ను ప్రారంభిస్తారని తెలిపారు. అలాగే బస్తీ దవాఖాన, గోసముద్రం చెరువులో బోటు షికారును ప్రారంభిస్తారని చెప్పారు. సాయంత్రం 6 గంటలకు ఏడుపాయల ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పరంపర శ్రీదేవి నత్య ప్రదర్శన కార్యక్రమానికి హాజరవుతారని వెల్లడించారు.

కోర్టుకెళ్లండి.. మా చేతిలో ఏంలేదు!

- రెవెన్యూ అధికారుల ఉచిత సలహా
- పరిష్కారానికి నోచుకోని భూసమస్యలు
- ప్రజావాణిలో మొరపెట్టుకుంటున్న రైతులు



మెదక్‌జోన్: ఈమె పేరు శ్రీపతి రాధమ్మ. మెదక్ మండలం రాజ్‌పల్లి. గ్రామ శివారులోని సర్వే నెంబర్ 556(అ)లో 1–11 గుంటల భూమి ఉంది. ప్రభుత్వం 2020లో ధరణిలో (ఆన్‌లైన్‌లో) భూములను పొందుపర్చింది. కాగా రాధమ్మకు 1–11 గుంటలకు బదులు 1–1 గుంట మాత్రమే రికార్డుల్లో నమోదైంది. మిగితా 10 గుంటల భూమిని ఆమె పక్కపొలం వ్యక్తి పేరు మీద రికార్డుకు ఎక్కించారు. ఈవిషయపై రాధమ్మ రెండేళ్లుగా తహసీల్దార్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తోంది. చివరకు ఆ కార్యాలయ అధికారి మా చేతిలో ఏం లేదు కోర్టుకు వెళ్లండి ఉచిత సలహా ఇచ్చాడు. ఇది ఒక్క రాధమ్మ పరిస్థితి మాత్రమే కాదు. వేలాది మంది బాధిత రైతులు నిత్యం భూసమస్యలపై కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు.

- చిన్నశంకరంపేట మండలం జంగరాయికి చెందిన చాకలి చంద్రకళకు గ్రామ శివారులోని 270/364/406 సర్వే నెంబర్‌లో 1.20 గుంటల భూమి ఉంది. ఈ భూమి ఆమె తాత ముత్తాతల నుంచి వచ్చింది. కాగా అధికారుల తప్పిదంతో ఈ భూమిని రికార్డుల్లో పొందుపర్చలేదు. ఫలితంగా ఆమె గత మూడేళ్లగా కార్యాలయాల చుట్టూ తిరుగుతుంది. అయినా ఇప్పటికీ న్యాయం జరగలేదు.
- మాసాయిపేట మండల కేంద్రానికి చెందిన మహిపాల్‌రెడ్డికి తూప్రాన్ మండల పరిధిలోని ఇస్లాంపూర్ శివారులో 50వ సర్వేనెంబర్‌లో 4.34 గుంటల పట్టా భూమి ఉంది. ఆ భూమిని 2008లో రెవెన్యూ అధికారులు ఓ మహిళ పేరిట పట్టా చేశారు. సదరు రైతు మహిపాల్‌రెడ్డి న్యాయం చేయాలని ప్రజావాణిలో అనేకమార్లు అర్జీ పెట్టుకున్నాడు. అయినా ఫలితం లేకుండా పోయింది.
- శివ్వంపేట గ్రామ శివారులో 315, 316 సర్వే నెంబర్లలో దొరవారికి చెందిన 1,200 ఎకరాల పట్టాభూములు ఉన్నాయి. అందులో 500 మేర ఎకరాలు అటవీశాఖకు గిఫ్ట్‌గా ఇచ్చారు. మిగితా 700 ఎకరాలను ఐదు దశబ్దాల క్రితం గ్రామస్తులకు విక్రయించారు. వారికి పట్టాలు కూడా జారీ అయ్యాయి.
- అర్హులైన రైతుల భూములను ధరణిలో పొందుపర్చడంలేదు. దీంతో ఆ సమస్యను పరిష్కరించాలని వందలాది మంది రైతులు అనేకమార్లు కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు.
- అలాగే చిన్నశంకరంపేట మండలం జంగరాయి గ్రామ శివారులో 270, 364, 406 సర్వే నంబర్లులో అబ్దుల్ ఖాదర్‌కు చెందిన 500 ఎకరాల భూములు ఉన్నాయి. వీటిని ఆరు దశాబ్దాల క్రితం గ్రామంలోని కొంతమంది రైతులు కొనుగోలు చేశారు.
- కాగా 2020 ధరణి రికార్డుల్లో ఈ భూములను పొందుపర్చిన క్షేత్రస్థాయి అధికారులు 10 శాతం రైతుల భూములను రికార్డుల్లో ఎక్కించలేదు. దీంతో ఆ రైతులంతా రెవెన్యూ కార్యాలయాల చుట్టూ ఇప్పటికీ తిరుగుతూనే ఉన్నారు.



ధరణితో కొత్త సమస్యలు

- జిల్లాలో సుమారు ఐదు లక్షలకు పైగా వ్యవసాయ భూములు ఉన్నాయి. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం 2017లో భూప్రక్షాళన చేపట్టింది. మూడేళ్ల పాటు సర్వే చేయించిన అధికారులు 2020 వరకు కొనసాగించి ధరణి వెబ్‌సైట్‌లో ఎక్కించారు.
- ఈ క్రమంలో కిందిస్థాయి రెవెన్యూ అధికారుల తప్పిదంతో వేలాది ఎకరాల భూములను పార్ట్(బీ)లో పెట్టారు.
- సమస్యలున్న భూములను తక్షణమే పరిష్కరించేందుకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తీసుకొచ్చిన ధరణి రైతుల సమస్యలను పరిష్కరించక పోగా కొత్త సమస్యలు తెచ్చి పెడుతుంది.
- ధరణి అందుబాటులోకి రాకముందు అధికారులు అనుకోకుండా చేసిన తప్పిదాలను గ్రామ సభ ఏర్పాటు చేసి రికార్డుల్లో సరిచేసుకునే వీలు ఉండేది.
- కానీ ధరణి వచ్చాక ఒక రైతు పొలం మరొకరి పేరిట రికార్డుల్లోకి నమోదైతే దానిని సరిచేసే అధికారం అధికారుల చేతుల్లో లేకుండా పోయింది.
- ఇలాంటి భూ సమస్యలున్న రైతులు ప్రతి సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తూనే ఉన్నారు. కానీ ఏ ఒక్క రైతు సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదు.

సమస్య మీది.. పరిష్కారం మాది

నేడు మున్సిపల్ సమస్యలపై 'సాక్షి' ఫోన్ ఇన్

మీ ఇంటిచుట్టూ కుక్కలు, కోతులు సంచరిస్తున్నాయా? తాగునీరు, వీధిలైట్లు, పారిశుధ్యంలో లోపాలున్నాయా? అయితే మీ సమస్యను అధికారుల దృష్టికి తీసుకురండి.. పరిష్కారానికి మా వంతు కృషి చేస్తాం.





తేదీ : 25.02.2023 సమయం: మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు

అధికారి: జానకిరాంసాగర్, మెదక్ మున్సిపల్ కమిషనర్

ఫోన్ చేయాల్సిన నంబర్: 9154293322

సీఎం కేసీఆర్ పేదల పక్షపాతి

నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, సునీతారెడ్డి

నర్సాపూర్: పేదలకు మేలు చేసే విధంగా సీఎం కేసీఆర్ నిర్ణయాలు తీసుకుంటున్నారని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో అసైన్‌మెంట్ భూముల పట్టా సర్టిఫికెట్లను పంపిణీ చేసి మాట్లాడారు. చాలా కాలంగా ప్రభుత్వ భూమిలో నివాసం ఉంటున్న పేదలకు సీఎం కేసీఆర్ 58 జీఓ తెచ్చి ఆయా స్థలాలను వారి పేర పట్టా చేశారని కొనియాడారు. 125 గజాల లోపు కబ్జాలో ఉన్న పట్టణంలో 65 మందికి పట్టాలు ఇస్తున్నట్టు చెప్పారు. ప్రస్తుతం పట్టాలు పొందిన వారికి సొంత ఇల్లు లేకపోతే అదేస్థలంలో డబుల్ బెడ్రూం నిర్మించుకునేందుకు ప్రాధాన్యం ఇస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ భూమిలో కబ్జాలో ఉన్న వ్యక్తులకు పట్టాలు ఇవ్వడం హర్షనీయమన్నారు. 58 జీఓ పేదలకు వరమని ఆమె కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నయిమోద్దీన్, కౌన్సిలర్లు అశోక్‌గౌడ్, రాంచందర్, బీఆర్‌ఎస్ నాయకులు శేఖర్, హబీబ్‌కాన్, సత్యంగౌడ్, భిక్షపతి, మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కులవృత్తులను గౌరవిస్తున్న ప్రభుత్వం

ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్



మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

చేగుంట(తూప్రాన్): రాష్ట్ర ప్రభుత్వం అన్ని కుల వృత్తులను సమానంగా గౌరవిస్తుందని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని కర్నాల్‌పల్లి ఎల్లమ్మ ఆలయం వద్ద ఈతవనంను సందర్శించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గౌడ కులస్తులు కులవృత్తిని కొనసాగించేందుకు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టినట్టు తెలిపారు. హరితహారంలో భాగంగా రాష్ట్రంలో 20 లక్షల ఈతమొక్కలు నాటి వాటిని కాపాడుతున్నట్టు చెప్పారు. గౌడ కులస్తులకే కాకుండా యాదవులు, దళితుల కోసం ప్రత్యేక పథకాలు తీసుకొచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని కొనియాడారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో గౌడ కులస్తులకు అన్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ ముదాం శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు మంచికట్ల శ్రీనివాస్, మోకు దెబ్బ జాతీయ ప్రధాన కార్యదర్శి బాల్‌రాజ్‌గౌడ్, రాగుల సిద్ధిరాములు గౌడ్, మెదక్ జిల్లా గౌడసంఘం అధ్యక్షుడు మల్లేశ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

గౌడ్స్ ఎవరికీ లంచాలు ఇవ్వొద్దు

రామాయంపేట(మెదక్): కల్లు విక్రయించి జీవనం సాగించే గౌడ్స్ ఎవరికీ లంచాలు ఇవ్వొద్దని.. ఎవరైనా ఇబ్బంది పెడితే తన దృష్టికి తీసుకురావాలని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం నిజామాబాద్ వెళ్తున్న ఆయన రామాయంపేటలో కొద్దిసేపు ఆగి స్థానిక నాయకులతో మాట్లాడారు.

నాయకుడు కూడా త్యాగధనుడే

ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు



శంకుస్థాపన చేస్తున్న మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేటజోన్: నాయకత్వం అంటే ఎలా ఉండాలి.. నాయకుడు అనే వాడు అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా చేయాల్సిన బాధ్యత గూర్చి, సమాజ హితం గురించి పడే తపన, తదితర అంశాల గురించి ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు కేడర్‌కు వివరిస్తూ నాయకుడు కూడా త్యాగధనుడే అంటూ దిశానిర్దేశం చేశారు. శుక్రవారం సిద్దిపేట నాలుగో వార్డులో యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్‌శెట్టి(గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం) సొంత భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువత ఉపాధి కోసం మంచి ఉద్దేశంతో శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా రాజకీయ నాయకుడు కూడా గొప్పవడని, పొలిటికల్ లీడర్ ఒక క్వాలిటీ అని, బ్యాంక్ అధికారులు, ఇతర అధికారులు తరహాలోనే లీడర్‌కు కూడా ఒక లక్షణం ఉంటుందన్నారు. లీడర్ అనే వాడు సమాజానికి మార్గదర్శకుడని అభివర్ణించారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ఇలాంటి సంస్థలను ప్రజల కోసం ఉపయోగించుకోవడంలో, ప్రజలను చైతన్యం చేయడంలో ప్రతి రాజకీయ నాయకుడు చొరవ చూపాలన్నారు. పదవులు లేవని, హోదా, అధికారం లేదనే భావన ఉండకుండా ప్రజలకు నాయకుడిగా ఎలా సేవలు అందించాలనే తపన ప్రతి లీడర్ మదిలో ఉండాలన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

మెదక్ కలెక్టరేట్: మెదక్ జిల్లా ఆస్పత్రి, తూప్రాన్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో కాంట్రాక్ట్ పద్ధతిన పనిచేసేందుకు సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రసూతి, గైనకాలజీ, అనస్తీషియా, పిడియాట్రిక్, రేడియాలజీలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టు మూడు పోస్టులకు అభ్యర్థులు ఆయా కోర్సుల్లో పీజీ చేసి ఉండాలన్నారు. ఎంపికైన వారికి నెలకు రూ. లక్ష వేతనం ఉంటుందన్నారు. అదేవిధంగా ఊపిరితిత్తుల, జనరల్ వైద్యులు రెండు పోస్టులకు గానూ పీజీ చేసి ఉండాలన్నారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఒరిజినల్ ధ్రువపత్రాలతో మార్చి 1న కలెక్టరేట్‌లో నిర్వహించే వాక్ ఇన్ ఇంటర్వ్యూకు హాజరు కావాలని సూచించారు.

కొనసాగుతున్న ఇంటర్ ప్రాక్టికల్స్



రామాయంపేట: ప్రయోగ పరీక్షను పరిశీలిస్తున్న జిల్లా ఇంటర్ విద్యాధికారి సత్యనారాయణ

మెదక్ కలెక్టరేట్: జిల్లాలో ఇంటర్ ద్వితీయ సంవత్సర జనరల్, ఒకేషనల్ ప్రయోగ పరీక్షలు కొనసాగుతున్నాయి. శుక్రవారం ఉదయం, మధ్యాహ్నం నిర్వహించిన ప్రయోగ పరీక్షలకు మొత్తం 582 మంది విద్యార్థులకు గానూ 552 మంది హాజరు కాగా 30 మంది గైర్హాజరయ్యారు. రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న పరీక్షలను జిల్లా అధికారులు పరిశీలించారు.

'కేతకి' హుండీ లెక్కింపు

- ఆదాయం రూ. 25,18,543
- విదేశీ కరెన్సీ..రద్దయిన నోట్ల సమర్పణ



హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న సేవా సమితి సభ్యులు

ఝరాసంగం(జహీరాబాద్): దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన కేతకి సంగమేశ్వర ఆలయ హుండీ ఆదాయాన్ని లెక్కించారు. శుక్రవారం ఆలయ ఈఓ శశిధర్, చైర్మన్ వెంకటేశంలు గర్భగుడిలోని పార్వతీపరమేశ్వరులకు ప్రత్యేక పూజలు నిర్వహించి లెక్కింపు ప్రారంభించారు. మహాశివరాత్రి జాతర నేపథ్యంలో రెండునెలలుగా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు స్వామి దర్శనానికి వచ్చారు. నగదురూపంలో మొక్కులు కూడా సమర్పించుకున్నారు. ఆ లయాధికారులు, పాలక మండలి సమక్షంలో సిరిసిల్ల రాజన్న జిల్లాలోని రాజేశ్వరసేవాసమితి సభ్యులు హుండీ ఆదాయాన్ని లెక్కించారు రూ.25,18,543 ఆదాయం వచ్చింది. హుండీలో అమెరికా, సింగపూర్ కరెన్సీని కానుకగా భక్తులు సమర్పించారు. రద్దయిన రూ.500 నోట్లు కూడా హుండీల్లో వేశారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ రంగారావు, చీఫ్ ఫెస్టివల్ అధికారి నరేందర్, సభ్యులు ఎంపీ.నాగన్న, నాగేశ్వర్ సజ్జన్, సంగన్న, లక్ష్మయ్య, పాటిల్, జూనియర్ అసిస్టెంట్ శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



రైతులకు అవగాహన కల్పిస్తున్న జేడీ ఆశకుమారి

కౌడిపల్లి(నర్సాపూర్): రైతులు వరి చిరు పొట్టదశకు ముందు మ్యూరెట్ ఆఫ్ పొటాష్ ఎకరాకు 15 నుంచి 20 కిలోలు వేసుకోవాలని జిల్లా వ్యవసాయశాఖ జేడీ ఆశకుమారి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని బతుకమ్మతండాలో రైతులకు వరి సాగుపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వరి పంటను ప్రతి రోజు పరిశీలించి సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. రైతులు పంట రుణాలను సకాలంలో రెన్యూవల్ చేసుకోవాలని తెలిపారు. సాగులో సమస్యలుంటే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓలు దివ్య, సృజన, రాజశేఖర్, రైతులు పాల్గొన్నారు.

మార్చి నాటికి పూర్తి కావాలి

'మనబడి' పనులపై కలెక్టర్ రాజర్షిషా సమీక్ష



మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షిషా

మెదక్ కలెక్టరేట్: మన ఊరు–మన బడి పనులు మార్చి నాటికి పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ రాజర్షిషా సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలు, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 30 లక్షలలోపు ఉన్న 256 కాంపోనెంట్ పనులు మార్చి నాటికి ఎట్టి పరిస్థితులలో పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. నిధుల కొరత లేదని, ప్రభుత్వం వద్ద రూ. 300 కోట్లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. చేసిన పనులకు వెంటవెంటనే నిధులు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. అధికారులు కుంటిసాకులు చెప్పకుండా నిబద్ధతతో పనిచేయాలన్నారు. క్వాలిటీ కంట్రోల్ ఇంజనీరింగ్ అధికారులు ప్రతి రోజు పనుల నాణ్యతను పరిశీలించి నివేదిక అందజేయాలన్నారు. మనబడి పనులు చేసేందుకు సర్పంచ్‌లు ముందుకు రాని పక్షంలో కాంట్రాక్టర్ల ద్వారా మొదలు పెట్టాలని అధికారులకు సూచించారు. గడువులోగా పనులు పూర్తికాకపోతే అందుకు డిప్యూటీ ఈఈలు, ఏఈలు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. పాఠశాలలకు కావాల్సిన డ్యూయల్ డెస్క్, గ్రీన్ చాక్ బోర్డుల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఇవ్వాలని డీఈఓకు సూచించారు.

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థుల ప్రతిభను బట్టి మూడు కేటగిరీలుగా విభజించి ప్రత్యేక తరగతుల ద్వారా బోధన అందించాలన్నారు. విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా మోటివేటర్లతో అవగాహన కలిగించాలని పేర్కొన్నారు. సమావేశంలో డీఈఓ రమేశ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ ఇంజనీరింగ్ అధికారులు, మండల నోడల్, విద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు. అలాగే జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో బీటీ రోడ్డు రెన్యూవల్ పనులు చేపట్టాలని కలెక్టర్ రాజర్షిషా ఆర్‌అండ్‌బీ అధికారులకు సూచించారు. టెండర్ దశ, అగ్రిమెంట్ పూర్తి కానీ వాటిపై చర్యలు తీసుకొని పనులు చేపట్టాలని సూచించారు.

హరితహారంపై ప్రత్యేక శ్రద్ధ

హరితహారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని.. ప్రతి శుక్రవారం అధికారులతో మానిటరింగ్ చేస్తున్నామని కలెక్టర్ రాజర్షిషా పేర్కొన్నారు. శుక్రవారం సీఎస్ శాంతి కుమారి, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. తొమ్మిదో విడత హరితహారంలో 30 లక్షల మొక్కల లక్ష్యానికి అనుగుణంగా నర్సరీలలో మొక్కలు సిద్ధం చేశామని తెలిపారు. అలాగే అర్హులైన వారికి పోడు పట్టాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు 158 గ్రామ పంచాయతీలు, 29 మున్సిపల్ వార్డుల్లో కంటి వెలుగు శిబిరాలను ఏర్పాటు చేసి 1,46,527 మందికి కంటి పరీక్షలు చేశామని చెప్పారు. 3,779 మందికి ప్రిస్క్రిప్షన్ గ్లాసులు అందించామన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు రమేశ్, ప్రతిమాసింగ్, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి చందూ నాయక్, ఆర్‌డీఓ సాయిరాం, డీఎస్‌ఓ శ్రీనివాస్, జిల్లా అటవీ అధికారి రవిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు కలెక్టరేట్‌లో ఉపాధి హామీ పథకంలో చేపట్టిన కార్యక్రమాల అమలు, ప్రగతిని కలెక్టర్ రాజర్షిషా సమీక్షించారు. ప్రతి గ్రామ పంచాయతీలో 50 నుంచి 200 మంది కూలీలకు పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే తెలంగాణ క్రీడా ప్రాంగాణాల ఏర్పాటుకు స్థలాలను గుర్తించాలని.. ప్రతి వైకుంఠధామం వినియోగంలో ఉండేలా నీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు.

సాక్షి
మెదక్
శనివారం । 25 । ఫిబ్రవరి । 2023



సైబర్ దందా.. మారిన పంథా
సైబర్ నేరగాళ్లు పంథా మార్చి దోపిడీకి తెగబడుతున్నారు. మెసేజ్‌లు, వెబ్‌లింక్‌లు పంపిస్తూ అకౌంట్లలోని సొమ్మును లూటీ చేస్తున్నారు. 8లో



మద్యం మత్తులో స్తంభం ఎక్కి..
మద్యం మత్తులో ఓ యువకుడు విద్యుత్ స్తంభం ఎక్కాడు. విద్యుదాఘాతంతో తీవ్రగాయాలై కిందపడ్డాడు. ఆస్పత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. 8లో



వ్యక్తి అనుమానాస్పద మృతి
నార్సింగి మండలం శేరిపల్లిలో ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. ఇది హత్యేనని ఆరోపిస్తూ మృతుడి కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. 8లో

న్యూస్‌రీల్

స్మార్ట్‌ఫోన్లకు దూరంగా ఉండాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న మల్లయ్య

చిలప్‌చెడ్(నర్సాపూర్): విద్యార్థులు స్మార్ట్‌ఫోన్లకు దూరంగా ఉండి చదువుపై దృష్టి పెట్టాలని జిల్లా షీటీం ఇన్‌చార్జి మల్లయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని గౌతాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలికలకు, మహిళలకు షీటీం అండగా ఉంటుందన్నారు. ఫోన్‌లో అనవసర లింక్‌లను క్లిక్ చేసి సైబర్ మోసగాళ్ల వలలో పడొద్దని సూచించారు. అనంతరం పాఠశాల షీటీంను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎస్‌ఐ మహ్మద్‌గౌస్, షీటీం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నిరంకుశ పాలనతో ప్రజల ఇబ్బందులు



మాట్లాడుతున్న జనార్దన్‌రెడ్డి

రామాయంపేట(మెదక్): బీఆర్‌ఎస్ నిరంకుశ పాలనలో ప్రతి గ్రామంలో మద్యం అమ్మకాలు పెరిగిపోయి ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నందు జనార్దన్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం మండలంలోని దామచెరువులో నిర్వహించిన ప్రజాగోస- బీజేపీ భరోసా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏ గ్రామంలో చూసినా రాత్రి, పగలు తేడా లేకుండా మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో అవినీతిపాలన కొనసాగుతుందని.. హామీల పేరిట ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. దళితబంధు పేరిట మరోసారి దళితులను ప్రభుత్వం మోసగించిందని విమర్శించారు. సమావేశంలో పార్టీ జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దిలీప్‌కుమార్, పట్టణ అధ్యక్షుడు శంకర్‌గౌడ్, సీనియర్ నాయకులు శంకర్, నాగరాజు, అశోక్, రంజిత్, హరీశ్, వినయ్, మధు, కనకయ్య, సాయి, తదితరులు పాల్గొన్నారు.

రామాయంపేట బల్దియా బడ్జెట్ రూ. 3.7 కోట్లు



సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, మున్సిపల్ చైర్మన్

రామాయంపేట(మెదక్): రామాయంపేట మున్సిపాలిటీలో శుక్రవారం 2023–24 సంవత్సరానికి గానూ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టగా.. సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఏడాదికి గానూ మొత్తం రూ.3.7 కోట్ల మేర ఆదాయానికి గానూ రూ.3.01 లక్ష ఖర్చు కింద చూపారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఉమాదేవి, మేనేజర్ శ్రీనివాస్, వైస్‌చైర్మన్ పుట్టి విజయలక్ష్మి, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

‘కంటి వెలుగు’ శిబిరం తనిఖీ

మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ తనిఖీ చేశారు. ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని సిబ్బందికి సూచించారు. ప్రజలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రావణి, సునంద, తదితరులు పాల్గొన్నారు.

రేపు జిల్లాకు మంత్రి హరీశ్‌రావు రాక

మెదక్ కలెక్టరేట్: రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు ఈనెల 26వ తేదీన వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు మెదక్ వస్తున్నారని కలెక్టర్ రాజర్షిషా శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు మంత్రి మెదక్ పట్టణం చేరుకొని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన క్రిటికల్ కేర్ యూనిట్‌ను ప్రారంభిస్తారని తెలిపారు. అలాగే బస్తీ దవాఖాన, గోసముద్రం చెరువులో బోటు షికారును ప్రారంభిస్తారని చెప్పారు. సాయంత్రం 6 గంటలకు ఏడుపాయల ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పరంపర శ్రీదేవి నత్య ప్రదర్శన కార్యక్రమానికి హాజరవుతారని వెల్లడించారు.

కోర్టుకెళ్లండి.. మా చేతిలో ఏంలేదు!

- రెవెన్యూ అధికారుల ఉచిత సలహా
- పరిష్కారానికి నోచుకోని భూసమస్యలు
- ప్రజావాణిలో మొరపెట్టుకుంటున్న రైతులు



మెదక్‌జోన్: ఈమె పేరు శ్రీపతి రాధమ్మ. మెదక్ మండలం రాజ్‌పల్లి. గ్రామ శివారులోని సర్వే నెంబర్ 556(అ)లో 1–11 గుంటల భూమి ఉంది. ప్రభుత్వం 2020లో ధరణిలో (ఆన్‌లైన్‌లో) భూములను పొందుపర్చింది. కాగా రాధమ్మకు 1–11 గుంటలకు బదులు 1–1 గుంట మాత్రమే రికార్డుల్లో నమోదైంది. మిగితా 10 గుంటల భూమిని ఆమె పక్కపొలం వ్యక్తి పేరు మీద రికార్డుకు ఎక్కించారు. ఈవిషయంపై రాధమ్మ రెండేళ్లుగా తహసీల్దార్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తోంది. చివరకు ఆ కార్యాలయ అధికారి మా చేతిలో ఏం లేదు కోర్టుకు వెళ్లండి ఉచిత సలహా ఇచ్చాడు. ఇది ఒక్క రాధమ్మ పరిస్థితి మాత్రమే కాదు. వేలాది మంది బాధిత రైతులు నిత్యం భూసమస్యలపై కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు.

- చిన్నశంకరంపేట మండలం జంగరాయికి చెందిన చాకలి చంద్రకళకు గ్రామ శివారులోని 270/364/406 సర్వే నెంబర్‌లో 1.20 గుంటల భూమి ఉంది. ఈ భూమి ఆమె తాత ముత్తాతల నుంచి వచ్చింది. కాగా అధికారుల తప్పిదంతో ఈ భూమిని రికార్డుల్లో పొందుపర్చలేదు. ఫలితంగా ఆమె గత మూడేళ్లుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతుంది. అయినా ఇప్పటికీ న్యాయం జరగలేదు.
- మాసాయిపేట మండల కేంద్రానికి చెందిన మహిపాల్‌రెడ్డికి తూప్రాన్ మండల పరిధిలోని ఇస్లాంపూర్ శివారులో 50వ సర్వేనెంబర్‌లో 4.34 గుంటల పట్టా భూమి ఉంది. ఆ భూమిని 2008లో రెవెన్యూ అధికారులు ఓ మహిళ పేరిట పట్టా చేశారు. సదరు రైతు మహిపాల్‌రెడ్డి న్యాయం చేయాలని ప్రజావాణిలో అనేకమార్లు అర్జీ పెట్టుకున్నాడు. అయినా ఫలితం లేకుండా పోయింది.
- శివ్వంపేట గ్రామ శివారులో 315, 316 సర్వే నెంబర్లలో దొరవారికి చెందిన 1,200 ఎకరాల పట్టాభూములు ఉన్నాయి. అందులో 500 మేర ఎకరాలు అటవీశాఖకు గిఫ్ట్‌గా ఇచ్చారు. మిగితా 700 ఎకరాలను ఐదు దశబ్దాల క్రితం గ్రామస్తులకు విక్రయించారు. వారికి పట్టాలు కూడా జారీ అయ్యాయి.
- అర్హులైన రైతుల భూములను ధరణిలో పొందుపర్చడంలేదు. దీంతో ఆ సమస్యను పరిష్కరించాలని వందలాది మంది రైతులు అనేకమార్లు కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు.
- అలాగే చిన్నశంకరంపేట మండలం జంగరాయి గ్రామ శివారులో 270, 364, 406 సర్వే నంబర్లలో అబ్దుల్ ఖాదర్‌కు చెందిన 500 ఎకరాల భూములు ఉన్నాయి. వీటిని ఆరు దశాబ్దాల క్రితం గ్రామంలోని కొంతమంది రైతులు కొనుగోలు చేశారు.
- కాగా 2020 ధరణి రికార్డుల్లో ఈ భూములను పొందుపర్చిన క్షేత్రస్థాయి అధికారులు 10 శాతం రైతుల భూములను రికార్డుల్లో ఎక్కించలేదు. దీంతో ఆ రైతులంతా రెవెన్యూ కార్యాలయాల చుట్టూ ఇప్పటికీ తిరుగుతూనే ఉన్నారు.



ధరణితో కొత్త సమస్యలు

- జిల్లాలో సుమారు ఐదు లక్షలకు పైగా వ్యవసాయ భూములు ఉన్నాయి. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం 2017లో భూప్రక్షాళన చేపట్టింది. మూడేళ్ల పాటు సర్వే చేయించిన అధికారులు 2020 వరకు కొనసాగించి ధరణి వెబ్‌సైట్‌లో ఎక్కించారు.
- ఈ క్రమంలో కిందిస్థాయి రెవెన్యూ అధికారుల తప్పిదంతో వేలాది ఎకరాల భూములను పార్ట్(బీ)లో పెట్టారు.
- సమస్యలున్న భూములను తక్షణమే పరిష్కరించేందుకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తీసుకొచ్చిన ధరణి రైతుల సమస్యలను పరిష్కరించక పోగా కొత్త సమస్యలు తెచ్చి పెడుతుంది.
- ధరణి అందుబాటులోకి రాకముందు అధికారులు అనుకోకుండా చేసిన తప్పిదాలను గ్రామ సభ ఏర్పాటు చేసి రికార్డుల్లో సరిచేసుకునే వీలు ఉండేది.
- కానీ ధరణి వచ్చాక ఒక రైతు పొలం మరొకరి పేరిట రికార్డుల్లోకి నమోదైతే దానిని సరిచేసే అధికారం అధికారుల చేతుల్లో లేకుండా పోయింది.
- ఇలాంటి భూ సమస్యలున్న రైతులు ప్రతి సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తూనే ఉన్నారు. కానీ ఏ ఒక్క రైతు సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదు.

సమస్య మీది.. పరిష్కారం మాది

నేడు మున్సిపల్ సమస్యలపై ‘సాక్షి’ ఫోన్ ఇన్

మీ ఇంటిచుట్టూ కుక్కలు, కోతులు సంచరిస్తున్నాయా? తాగునీరు, వీధిలైట్లు, పారిశుధ్యంలో లోపాలున్నాయా? అయితే మీ సమస్యను అధికారుల దృష్టికి తీసుకురండి.. పరిష్కారానికి మా వంతు కృషి చేస్తాం.





తేదీ : 25.02.2023 సమయం: మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు

అధికారి: జానకిరాంసాగర్, మెదక్ మున్సిపల్ కమిషనర్

ఫోన్ చేయాల్సిన నంబర్: 9154293322

సీఎం కేసీఆర్ పేదల పక్షపాతి

నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, సునీతారెడ్డి

నర్సాపూర్: పేదలకు మేలు చేసే విధంగా సీఎం కేసీఆర్ నిర్ణయాలు తీసుకుంటున్నారని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో అసైన్‌మెంట్ భూముల పట్టా సర్టిఫికెట్లను పంపిణీ చేసి మాట్లాడారు. చాలా కాలంగా ప్రభుత్వ భూమిలో నివాసం ఉంటున్న పేదలకు సీఎం కేసీఆర్ 58 జీఓ తెచ్చి ఆయా స్థలాలను వారి పేర పట్టా చేశారని కొనియాడారు. 125 గజాల లోపు కబ్జాలో ఉన్న పట్టణంలో 65 మందికి పట్టాలు ఇస్తున్నట్టు చెప్పారు. ప్రస్తుతం పట్టాలు పొందిన వారికి సొంత ఇల్లు లేకపోతే అదేస్థలంలో డబుల్ బెడ్రూం నిర్మించుకునేందుకు ప్రాధాన్యం ఇస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ భూమిలో కబ్జాలో ఉన్న వ్యక్తులకు పట్టాలు ఇవ్వడం హర్షనీయమన్నారు. 58 జీఓ పేదలకు వరమని ఆమె కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నయిమోద్దీన్, కౌన్సిలర్లు అశోక్‌గౌడ్, రాంచందర్, బీఆర్‌ఎస్ నాయకులు శేఖర్, హబీబ్‌కాన్, సత్యంగౌడ్, భిక్షపతి, మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కులవృత్తులను గౌరవిస్తున్న ప్రభుత్వం

ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్



మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

చేగుంట(తూప్రాన్): రాష్ట్ర ప్రభుత్వం అన్ని కుల వృత్తులను సమానంగా గౌరవిస్తుందని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని కర్నాల్‌పల్లి ఎల్లమ్మ ఆలయం వద్ద ఈతవనంను సందర్శించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గౌడ కులస్తులు కులవృత్తిని కొనసాగించేందుకు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టినట్టు తెలిపారు. హరితహారంలో భాగంగా రాష్ట్రంలో 20 లక్షల ఈతమొక్కలు నాటి వాటిని కాపాడుతున్నట్టు చెప్పారు. గౌడ కులస్తులకే కాకుండా యాదవులు, దళితుల కోసం ప్రత్యేక పథకాలు తీసుకొచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని కొనియాడారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో గౌడ కులస్తులకు అన్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ ముదాం శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు మంచికట్ల శ్రీనివాస్, మోకు దెబ్బ జాతీయ ప్రధాన కార్యదర్శి బాల్‌రాజ్‌గౌడ్, రాగుల సిద్దిరాములు గౌడ్, మెదక్ జిల్లా గౌడసంఘం అధ్యక్షుడు మల్లేశ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

గౌడ్స్ ఎవరికీ లంచాలు ఇవ్వొద్దు

రామాయంపేట(మెదక్): కల్లు విక్రయించి జీవనం సాగించే గౌడ్స్ ఎవరికీ లంచాలు ఇవ్వొద్దని.. ఎవరైనా ఇబ్బంది పెడితే తన దృష్టికి తీసుకురావాలని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం నిజామాబాద్ వెళ్తున్న ఆయన రామాయంపేటలో కొద్దిసేపు ఆగి స్థానిక నాయకులతో మాట్లాడారు.

కొనసాగుతున్న ఇంటర్ ప్రాక్టికల్స్

మెదక్ కలెక్టరేట్: జిల్లాలో ఇంటర్ ద్వితీయ సంవత్సర జనరల్, ఒకేషనల్ ప్రయోగ పరీక్షలు కొనసాగుతున్నాయి. శుక్రవారం ఉదయం, మధ్యాహ్నం నిర్వహించిన ప్రయోగ పరీక్షలకు మొత్తం 582 మంది విద్యార్థులకు గానూ 552 మంది హాజరు కాగా 30 మంది గైర్హాజరయ్యారు. రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న పరీక్షలను జిల్లా అధికారులు పరిశీలించారు.



రామాయంపేట: ప్రయోగ పరీక్షను పరిశీలిస్తున్న జిల్లా ఇంటర్ విద్యాధికారి సత్యనారాయణ

నాయకుడు కూడా త్యాగధనుడే

ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు



శంకుస్థాపన చేస్తున్న మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేటజోన్: నాయకత్వం అంటే ఎలా ఉండాలి.. నాయకుడు అనే వాడు అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా చేయాల్సిన బాధ్యత గూర్చి, సమాజ హితం గురించి పడే తపన, తదితర అంశాల గురించి ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు కేడర్‌కు వివరిస్తూ నాయకుడు కూడా త్యాగధనుడే అంటూ దిశానిర్దేశం చేశారు. శుక్రవారం సిద్దిపేట నాలుగో వార్డులో యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్‌శెట్టి(గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం) సొంత భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువత ఉపాధి కోసం మంచి ఉద్దేశంతో శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా రాజకీయ నాయకుడు కూడా గొప్పవడని, పొలిటికల్ లీడర్ ఒక క్వాలిటీ అని, బ్యాంక్ అధికారులు, ఇతర అధికారులు తరహాలోనే లీడర్‌కు కూడా ఒక లక్షణం ఉంటుందన్నారు. లీడర్ అనే వాడు సమాజానికి మార్గదర్శకుడని అభివర్ణించారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ఇలాంటి సంస్థలను ప్రజల కోసం ఉపయోగించుకోవడంలో, ప్రజలను చైతన్యం చేయడంలో ప్రతి రాజకీయ నాయకుడు చొరువ చూపాలన్నారు. పదవులు లేవని, హోదా, అధికారం లేదనే భావన ఉండకుండా ప్రజలకు నాయకుడిగా ఎలా సేవలు అందించాలనే తపన ప్రతి లీడర్ మదిలో ఉండాలన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

మెదక్ కలెక్టరేట్: మెదక్ జిల్లా ఆస్పత్రి, తూప్రాన్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో కాంట్రాక్ట్ పద్ధతిన పనిచేసేందుకు సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రసూతి, గైనకాలజీ, అనస్తీషియా, పిడియాట్రిక్, రేడియాలజీలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టు మూడు పోస్టులకు అభ్యర్థులు ఆయా కోర్సుల్లో పీజీ చేసి ఉండాలన్నారు. ఎంపికైన వారికి నెలకు రూ. లక్ష వేతనం ఉంటుందన్నారు. అదేవిధంగా ఊపిరితిత్తుల, జనరల్ వైద్యులు రెండు పోస్టులకు గానూ పీజీ చేసి ఉండాలన్నారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఒరిజినల్ ధ్రువపత్రాలతో మార్చి 1న కలెక్టరేట్‌లో నిర్వహించే వాక్ ఇన్ ఇంటర్వ్యూకు హాజరు కావాలని సూచించారు.

‘కేతకి’ హుండీ లెక్కింపు

- ఆదాయం రూ. 25,18,543
- విదేశీ కరెన్సీ..రద్దయిన నోట్ల సమర్పణ



హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న సేవా సమితి సభ్యులు

ఝరాసంగం(జహీరాబాద్): దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన కేతకి సంగమేశ్వర ఆలయ హుండీ ఆదాయాన్ని లెక్కించారు. శుక్రవారం ఆలయ ఈఓ శశిధర్, చైర్మన్ వెంకటేశంలు గర్భగుడిలోని పార్వతీపరమేశ్వరులకు ప్రత్యేక పూజలు నిర్వహించి లెక్కింపు ప్రారంభించారు. మహాశివరాత్రి జాతర నేపథ్యంలో రెండునెలలుగా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు స్వామి దర్శనానికి వచ్చారు. నగదురూపంలో మొక్కులు కూడా సమర్పించుకున్నారు. ఆలయాధికారులు, పాలక మండలి సమక్షంలో సిరిసిల్ల రాజన్న జిల్లాలోని రాజేశ్వరసేవాసమితి సభ్యులు హుండీ ఆదాయాన్ని లెక్కించారు రూ.25,18,543 ఆదాయం వచ్చింది. హుండీలో అమెరికా, సింగపూర్ కరెన్సీని కానుకగా భక్తులు సమర్పించారు. రద్దయిన రూ.500 నోట్లు కూడా హుండీల్లో వేశారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ రంగారావు, చీఫ్ ఫెస్టివల్ అధికారి నరేందర్, సభ్యులు ఎంపీ.నాగన్న, నాగేశ్వర్ సజ్జన్, సంగన్న, లక్ష్మయ్య, పాటిల్, జూనియర్ అసిస్టెంట్ శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



రైతులకు అవగాహన కల్పిస్తున్న జేడీ ఆశకుమారి

కౌడిపల్లి(నర్సాపూర్): రైతులు వరి చిరు పొట్టదశకు ముందు మ్యూరెట్ ఆఫ్ పొటాష్ ఎకరాకు 15 నుంచి 20 కిలోలు వేసుకోవాలని జిల్లా వ్యవసాయశాఖ జేడీ ఆశకుమారి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని బతుకమ్మతండాలో రైతులకు వరి సాగుపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వరి పంటను ప్రతి రోజు పరిశీలించి సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. రైతులు పంట రుణాలను సకాలంలో రెన్యూవల్ చేసుకోవాలని తెలిపారు. సాగులో సమస్యలుంటే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓలు దివ్య, సృజన, రాజశేఖర్, రైతులు పాల్గొన్నారు.

మార్చి నాటికి పూర్తి కావాలి

‘మనబడి’ పనులపై కలెక్టర్ రాజర్షిషా సమీక్ష



మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షిషా

మెదక్ కలెక్టరేట్: మన ఊరు–మన బడి పనులు మార్చి నాటికి పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ రాజర్షిషా సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలు, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 30 లక్షలలోపు ఉన్న 256 కాంపోనెంట్ పనులు మార్చి నాటికి ఎట్టి పరిస్థితులలో పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. నిధుల కొరత లేదని, ప్రభుత్వం వద్ద రూ. 300 కోట్లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. చేసిన పనులకు వెంటవెంటనే నిధులు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. అధికారులు కుంటిసాకులు చెప్పకుండా నిబద్ధతతో పనిచేయాలన్నారు. క్వాలిటీ కంట్రోల్ ఇంజనీరింగ్ అధికారులు ప్రతి రోజు పనుల నాణ్యతను పరిశీలించి నివేదిక అందజేయాలన్నారు. మనబడి పనులు చేసేందుకు సర్పంచ్‌లు ముందుకు రాని పక్షంలో కాంట్రాక్టర్ల ద్వారా మొదలు పెట్టాలని అధికారులకు సూచించారు. గడువులోగా పనులు పూర్తికాకపోతే అందుకు డిప్యూటీ ఈఈలు, ఏఈలు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. పాఠశాలలకు కావాల్సిన డ్యూయల్ డెస్క్, గ్రీన్ చాక్ బోర్డుల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఇవ్వాలని డీఈఓకు సూచించారు.

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థుల ప్రతిభను బట్టి మూడు కేటగిరీలుగా విభజించి ప్రత్యేక తరగతుల ద్వారా బోధన అందించాలన్నారు. విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా మోటివేటర్లతో అవగాహన కలిగించాలని పేర్కొన్నారు. సమావేశంలో డీఈఓ రమేశ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ ఇంజనీరింగ్ అధికారులు, మండల నోడల్, విద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు. అలాగే జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో బీటీ రోడ్ల రెన్యూవల్ పనులు చేపట్టాలని కలెక్టర్ రాజర్షిషా ఆర్అండ్‌బీ అధికారులకు సూచించారు. టెండర్ దశ, అగ్రిమెంట్ పూర్తి కానీ వాటిపై చర్యలు తీసుకొని పనులు చేపట్టాలని సూచించారు.

హరితహారంపై ప్రత్యేక శ్రద్ధ

హరితహారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని.. ప్రతి శుక్రవారం అధికారులతో మానిటరింగ్ చేస్తున్నామని కలెక్టర్ రాజర్షిషా పేర్కొన్నారు. శుక్రవారం సీఎస్ శాంతి కుమారి, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. తొమ్మిదో విడత హరితహారంలో 30 లక్షల మొక్కల లక్ష్యానికి అనుగుణంగా నర్సరీలలో మొక్కలు సిద్ధం చేశామని తెలిపారు. అలాగే అర్హులైన వారికి పోడు పట్టాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు 158 గ్రామ పంచాయతీలు, 29 మున్సిపల్ వార్డుల్లో కంటి వెలుగు శిబిరాలను ఏర్పాటు చేసి 1,46,527 మందికి కంటి పరీక్షలు చేశామని చెప్పారు. 3,779 మందికి ప్రిస్క్రిప్షన్ గ్లాసులు అందించామన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు రమేశ్, ప్రతిమాసింగ్, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి చందూ నాయక్, ఆర్‌డీఓ సాయిరాం, డీఎస్‌ఓ శ్రీనివాస్, జిల్లా అటవీ అధికారి రవిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు కలెక్టరేట్‌లో ఉపాధి హామీ పథకంలో చేపట్టిన కార్యక్రమాల అమలు, ప్రగతిని కలెక్టర్ రాజర్షిషా సమీక్షించారు. ప్రతి గ్రామ పంచాయతీలో 50 నుంచి 200 మంది కూలీలకు పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే తెలంగాణ క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు స్థలాలను గుర్తించాలని.. ప్రతి వైకుంఠధామం వినియోగంలో ఉండేలా నీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు.

క్లుప్తంగా

పట్టుబడిన వాహనదారులకు జరిమానా

పటాన్‌చెరు టౌన్‌: డ్రంకెన్‌ డ్రైవ్‌లో పట్టుబడిన వాహనదారులకు కోర్టు జరిమానా విధించింది. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని పటాన్‌చెరు ట్రాఫిక్‌ సీఐ ప్రవీణ్‌ రెడ్డి అన్నారు. బుధ, గురువారాల్లో నిర్వహించిన డ్రంకెన్‌ డ్రైవ్‌లో 25 మంది పట్టుబడ్డారు. వారిని శుక్రవారం సంగారెడ్డి కోర్టులో హాజరుపర్చగా జడ్జి 24 మందికి ఒక్కొక్కరికి రూ.2 వేలు, మరో వ్యక్తికి రూ.3 వేల జరిమాన విధించినట్లు పోలీసులు తెలిపారు.

తనిఖీల్లో పట్టుబడిన 13 మందికి..

సిద్దిపేటకమాన్‌: మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వాహనదారులకు సిద్దిపేట కోర్టు జరిమానా విధించింది. సిద్దిపేట పట్టణంలోని నర్సాపూర్‌ చౌరస్తా, ఎంపీడీఓ కార్యాలయ చౌరస్తా, రాజీవ్‌ రహదారిపై సిద్దిపేట ట్రాఫిక్‌ సీఐ రామకృష్ణ తమ సిబ్బందితో నిర్వహించిన వాహనాల తనిఖీల్లో 13 మంది పట్టుబడ్డారు. వారిని సిద్దిపేట కోర్టులో హాజరుపర్చగా జడ్జి రమేశ్‌బాబు రూ.29,500 జరిమానా విధించారు.

నగల తయారీ దుకాణంలో అగ్నిప్రమాదం


మంటలను ఆర్పివేస్తున్న స్థానికుడు

కోహెడరూరల్‌(హుస్నాబాద్‌): నగల తయారీ దుకాణంలో అగ్నిప్రమాదం సంభవించింది. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని బస్వాపూర్‌ గ్రామంలో నగలతయారీ దుకాణంలో గ్యాస్‌ సిలిండర్‌ లీకై మంటలు చెలరేగాయి. షాపు యాజమాని లక్ష్మీనారాయణ శుక్రవారం బంగారు ఆభరణాలు తయారు చేస్తుండగా దుకాణంలోని గ్యాస్‌ సిలిండర్‌ లీకై మంటలు చెలరేగాయి. దీంతో స్థానికుల సహకారంతో మంటలను ఆర్పివేశారు. ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పిలుచ్చుకున్నారు.

బైక్‌ చోరీ

జహీరాబాద్‌ టౌన్‌: పట్టణంలోని సాయిరాం నగర్‌లో కాలనీలో మోటారు బైక్‌ను చోరీ చేశారు. సాయిరాం నగర్‌ కాలనీలో నివాసం ఉంటున్న సుదర్శన్‌ ఏపీ28 డీఆర్‌8838 నంబర్‌ గల హీరో గ్లామర్‌ మోటారు బైక్‌ ఇంటి ముందు పార్క్‌ చేశాడు. శుక్రవారం లేచి చూసేసరికి బైక్‌ కనిపించలేదు. దీంతో బాధితుడు సుదర్శన్‌ జహీరాబాద్‌ టౌన్‌ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

చోరీకి యత్నించిన వ్యక్తి అరెస్ట్‌


ఏటీఎంలో చోరీకి యత్నించిన వ్యక్తిని అరెస్ట్‌ చేసిన పోలీసులు

నర్సాపూర్‌: నర్సాపూర్‌లోని ఓ ఏటీఎంలో చోరీ చేసేందుకు యత్నించిన వ్యక్తిని అరెస్ట్‌ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ శివకుమార్‌ తెలిపారు. పట్టణంలోని బస్టాండ్‌లోని ఏటీఎంలో గురువారం రాత్రి చోరీ చేసేందుకు ప్రయత్నించాడని ఫిర్యాదు రావడంతో కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. సీసీ కెమెరా ఫుటేజీ ఆధారంగా విచారణ చేయగా మండలంలోని పెద్దమ్మ తండాకు చెందిన భాస్కర్‌ ఏటీఎంలో చోరీకి యత్నించినట్లు రుజువుకావడంతో శుక్రవారం అతడిని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపర్చినట్లు చెప్పారు.

సైబర్‌ దందా.. మారిన పంథా

- వెలుగుచూస్తున్న రోజుకో కొత్త తరహా మోసం
- ఉద్యోగం, లక్కీ డ్రా, ఈకేవైసీ, ఆన్‌లైన్‌ డెలివరీ పేర్లతో బురిడీ
- నేరగాళ్లు పంపిన లింక్‌లు ఓపెన్‌ చేస్తే ఖాతా ఖాళీ
- 2019 నుంచి ఇప్పటి వరకు 400 పైగా కేసులు



సిద్దిపేటకమాన్‌: సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్‌కు చెందిన తరుణ్‌తేజ్‌ వాట్సప్‌కు గుర్తు తెలియని నంబర్‌ నుంచి పార్ట్‌టైం జాబ్‌ ఉందంటూ మెసేజ్‌ వచ్చింది. ఆ నెంబర్‌కు తరుణ్‌ ఫోన్‌ చేయగా తన వివరాలు రిజిస్ట్రేషన్‌ చేసుకోమని, అదేవిధంగా టెలిగ్రామ్‌ ద్వారా పెట్టుబడి పెడితే సులభంగా కమీషన్‌ వస్తుందని పేర్కొన్నాడు. అది నమ్మిన బాధితుడు రూ.9,76,240 పెట్టుబడి పెట్టాడు. తర్వాత ఆ నంబర్‌కు ఫోన్‌ చేయగా ఎలాంటి స్పందన లేకపోవడంతో తాను మోసపోయినట్లు గ్రహించి బాధితుడు వెంటనే జాతీయ హెల్ప్‌లైన్‌ నంబర్‌ 1930కు ఫోన్‌ చేసి ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు బాధితుడు పంపిన డబ్బులను ఫ్రీజ్‌ చేశారు.

సిద్దిపేట పట్టణం హనుమాన్‌ నగర్‌కు చెందిన రవీందర్‌రెడ్డికి గుర్తు తెలియని వ్యక్తి ఫోన్‌ చేసి ఇండియా బుల్స్‌ నుంచి ఫోన్‌ చేస్తున్నాను, మీకు లోన్‌ మంజూరైందంటూ మాటలు కలిపాడు. ఇందుకుగాను ప్రాసెసింగ్‌ చార్జీల నిమిత్తం కొంత చెల్లించాలని సైబర్‌ నేరస్తుడు చెప్పిన మాటలు నమ్మి ఆన్‌లైన్‌లో రూ.18,422 చెల్లించాడు. తర్వాత ఆ ఫోన్‌ నంబర్‌కు ఫోన్‌ చేస్తే స్విచ్‌ ఆఫ్‌ రావడంతో తాను మోసపోయినట్లు గ్రహించి బాధితుడు జాతీయ హెల్ప్‌లైన్‌ నంబర్‌కు ఫోన్‌ చేసి ఫిర్యాదు చేశాడు. ఇవే కాకుండా జిల్లాలో చాలా మంది అపరిచితుల

జిల్లాలో నమోదైన కేసులు, రికవరీ చేసిన డబ్బుల వివరాలు

సంవత్సరం	నమోదైన కేసులు	రికవరీ చేసిన డబ్బులు
2019	14	రూ.2,56,340
2020	25	రూ.6,57,000
2021	80	రూ.9,69,750
2022	120	రూ.26,12,914
2023లో	220 ఇప్పటి వరకు	రూ.71,00,974

ఫోన్‌కాల్స్‌కు స్పందించి అత్యాశకు పోయి డబ్బులు పొగొట్టుకుంటున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. సులభంగా డబ్బు సంపాదించవచ్చని కొందరు, లక్కీ డ్రా గెలుచుకున్నారంటూ వచ్చే ఫోన్స్‌ కాల్స్‌కు స్పందించే వారు మరికొందరు, ఈకేవైసీ అప్‌డేట్‌, ఉద్యోగాల పేరిట వచ్చే మెసెజ్‌లు, ఫోన్‌ కాల్స్‌కు స్పందించి బాధితులు సైబర్‌ నేరగాళ్ల వలలో పడి మోసపోతున్నారు. పోలీసు కమిషనరేట్‌ పరిధిలో 2019 నుంచి ఇప్పటి వరకు 459 సైబర్‌ నేరాల కేసులు నమోదయ్యాయి. వీటిలో రూ. 1,15,96,978 మొత్తాన్ని రికవరీ చేసినట్లు పోలీసు అధికారులు పేర్కొన్నారు.

అవగహన కల్పిస్తున్నా..

పోలీసులు సైబర్‌ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నా అత్యాసకుపోయి వారు సైబర్‌ మోసాలకు గురవుతున్నారు. నిరక్షరాస్యులు, అమాయక ప్రజలతో పాటు విద్యావంతులు కూడా సైబర్‌ మోసాల బారినపడి ఆర్థికంగా నష్టపోతున్నారు. గుర్తు తెలియని వ్యక్తులు పంపే మెసేజ్‌లకు, ఫోన్‌ కాల్స్‌కు స్పందించకూడదని, వ్యక్తిగత, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్‌ నంబర్‌, ఓటీపీ వివరాలు గుర్తు తెలియని వ్యక్తులకు తెలుపకూడదని పోలీసు అధికారులు హెచ్చరిస్తున్నారు. ఏదైన సైబర్‌ నేరం జరిగినా వెంటనే లేదా 24 గంటల్లోపు జాతీయ హెల్ప్‌లైన్‌ నంబర్‌ 1930కు ఫోన్‌ చేసి ఫిర్యాదు చేస్తే పొగొట్టుకున్న డబ్బులు ఫ్రీజ్‌ చేసే అవకాశం ఉంటుందని పోలీసు అధికారులు చెబుతున్నారు.

జిల్లాలో నమోదైన కేసులు

పోలీసు కమిషనరేట్‌ పరిధిలో 2019 నుంచి ఇప్పటి వరకు 459 కేసులు నమోదయ్యాయి. సైబర్‌ మోసాల్లో డబ్బులు పొగొట్టుకున్న బాధితులు సత్వరమే స్పందించడంతో పోలీసు అధికారులు బాధితులు పంపిన ఖాతాలను ఫ్రీజ్‌ చేస్తున్నారు. 2019లో 14 కేసుల్లో రూ.2,56,340, 2020లో 25 కేసుల్లో రూ.6,57,000, 2021లో 80 కేసుల్లో రూ.9,69,750, 2022లో 120 కేసుల్లో రూ.26,12,914, 2023లో ఇప్పటివరకు 220 సైబర్‌ నేరాల కేసుల్లో బాధితులు పొగొట్టుకున్న రూ.71,00,974 నగదు ఫ్రీజ్‌ చేశారు.

అప్రమత్తంగా ఉండాలి



సైబర్‌ నేరగాళ్లతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. అపరిచితులు చేసే ఫోన్‌ కాల్స్‌కు, మెసేజ్‌లకు ఎవరూ స్పందించకూడదు. వ్యక్తిగత, బ్యాంకు, ఓటీపీ వివరాలు తెలుపకూడదు. ఉచితంగా గిఫ్ట్‌ గెలుచుకున్నారు, ఉద్యోగం ఉందంటూ, కేవైసీ అప్‌డేట్‌, పారపాటుగా మీ ఖాతాలోకి డబ్బులు వచ్చాయంటూ గుర్తు తెలియని వ్యక్తులు చేసే ఫోన్‌ కాల్స్‌కు స్పందించి సైబర్‌ నేరగాళ్ల చేతిలో మోసపోకూడదు. సైబర్‌ నేరం జరిగిన వెంటనే లేదా 24 గంటల్లోపు జాతీయ హెల్ప్‌లైన్‌ నంబర్‌కు ఫిర్యాదు చేయాలి.

– ఎస్‌.మహేందర్‌, సిద్దిపేట అడిషనల్‌ డీసీపీ అడ్మిన్‌

డైరెక్టర్‌ పదవి పోతుందనే భయంతోనే ఆరోపణలు

రామాయంపేట సహకార సంఘం చైర్మన్‌ బాదె చంద్రం


మాట్లాడుతున్న చైర్మన్‌ బాదె చంద్రం

రామాయంపేట(మెదక్‌): డైరెక్టర్‌ పదవి పోతుందనే భయంతోనే రామాయంపేట సహకార సంఘం డైరెక్టర్‌ దేవుని నర్సింహులు తమపై అవసనర ఆరోపణలు చేస్తున్నారని సంఘం చైర్మన్‌ బాదె చంద్రం ఆరోపించారు. శుక్రవారం సంఘం వైస్‌ చైర్మన్‌ సులోచన, డైరెక్టర్లు సుధాకర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, రమావత్‌ లక్ష్మి, లద్ద నిర్మల, భాగ్యలక్ష్మితో కలిసి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. దేవుని నర్సింహులుకు ముగ్గురు సంతానం ఉండటంతో బచ్చురాజ్‌పల్లి నరేందర్‌ డీసీఓకు ఫిర్యాదు చేశారని, అధికారుల విచారణలో అది వాస్తవమేనని తేలిందన్నారు. తన డైరెక్టర్‌ పదవి పోతుందనే భయంతోనే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించి రూ.20 లక్షలు దుర్వినియోగమైనట్లు నర్సింహులు చేసిన ఆరోపణలు తప్పని, గోనె సంచులు కొనుగోలు చేసే అధికారం తమకు లేదని స్పష్టం చేశారు. ఏటా గోనె సంచులు సవిల్‌ సప్లయి కార్యాలయం నుంచి తమకు వస్తాయని, మిగిలిన సంచులు తాము అధికారులకు అప్పగించామన్నారు. నిధులు దుర్వినియోగానికి పాల్పడితే ఏశిక్షకైనా సిద్ధమేనని బాదె చంద్రం ప్రకటించారు.

బీడీఎల్‌ ఉద్యోగికి లండన్‌ రికార్డ్స్‌లో చోటు


మంత్రి చేతులమీదుగా ప్రశంసపత్రాన్ని అందుకుంటున్న డాక్టర్‌ రఘు

పటాన్‌చెరు: లండన్‌కి చెందిన వండర్‌ బుక్‌ ఆఫ్‌ రికార్డ్స్‌ ఇంటర్నేషనల్‌లో ప్రముఖ సామాజిక కార్యకర్త, బీడీఎల్‌ విన్నర్స్‌ ఫౌండేషన్‌ అధ్యక్షుడు డాక్టర్‌ రఘు అరికపూడినకు చోటు లభించింది. శుక్రవారం మినిస్టర్స్‌ కాలనీలో తెలంగాణ రాష్ట్ర ఇంధనశాఖ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా వండర్‌ బుక్‌ ఆఫ్‌ రికార్డ్స్‌ ప్రశంస పత్రాన్ని, అవార్డ్‌ను అందుకున్నారు. 35 ఏళ్లుగా ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ఆ అవార్డు లభించింది. ఈ సందర్భంగా రఘు మాట్లాడారు. బీడీఎల్‌లో ఓ సామాన్య కార్మికుడిగా సేవలందిస్తూ దేశంలోని ఎన్నో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సామాజిక కార్యక్రమాలను నిర్వహించానన్నారు. ఇప్పటి వరకు 18 వేల మంది నిరుపేదలకు సాయం అందించినట్లు తెలిపారు. తన సేవలను గుర్తించి అంతర్జాతీయ అవార్డు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఇది మరింత బాధ్యత పెంచిందన్నారు. తనకు సహాయ సహకారాలను అందించిన బీడీఎల్‌ ఉద్యోగులు, హోప్‌ ఫర్‌ స్పందన అభిషిక్తకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వండర్‌ బుక్‌ ఆఫ్‌ రికార్డ్స్‌ ఇండియా సమన్వయకర్త డాక్టర్‌ బింగి నరేంద్రగౌడ్‌ పాల్గొన్నారని తెలిపారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన


అవెన్యూ ప్లాంటేషన్‌ పనులను పరిశీలిస్తున్న అధికారులు

హుస్నాబాద్‌రూరల్‌: హుస్నాబాద్‌ మండలం జిల్లెలగడ్డ, మహ్మదాపూర్‌ గ్రామాల్లో చేపట్టిన ఉపాధి హామీ పనులను శుక్రవారం సీఆర్డీ టెక్నికల్‌ బృందం పరిశీలించింది. జిల్లెలగడ్డలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన అవెన్యూ ప్లాంటేషన్‌, గ్రామ పంచాయతీ భవన నిర్మాణం, వైకుంఠధామాలు, మొక్కల పెంపకం పనుల నాణ్యతను క్వాలిటీ కంట్రోల్‌ అధికారులు సంతోష్‌కుమార్‌, మమత తనిఖీ చేశారు. అలాగే మహ్మదాపూర్‌లో చెరువు పనులను పరిశీలించారు. అధికారుల వెంట ఏపీడీ ఓబులేశ్‌, ఎంపీడీఓ కుమారస్వామి, ఏపీఓ పద్మ, ఈసీ శ్రీనివాస్‌, సర్పంచ్‌లు లావుడ్య స్వరూప ఉన్నారు.

పాత కక్షల నేపథ్యంలో యువకుడి హత్య

- తమ్ముడిని చంపాడనే అనుమానంతో దారుణం
- సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పటాన్‌చెరు పోలీసులు


రాజు మృతదేహం

అపటాన్‌చెరుటౌన్‌: తన తమ్ముడిని చంపాడనే అనుమానంతో ఓ యువకుడిని హత్య చేసిన సంఘటన పటాన్‌చెరు పోలీస్‌ స్టేషన్‌ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. పటాన్‌చెరు మండలం లకడారం గ్రామానికి చెందిన మ్యాగని రాజు(24) కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన మానసను వివాహం చేసుకున్నాడు. అయితే ఇటీవలే మానస పుట్టింటికి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో మృతుడు రాజు తండ్రి కిష్టయ్య సంగారెడ్డి రాజంపేట ఇందిరా కాలనీకి చెందిన తన బావమరిది మల్లేశం కు ఫోన్‌ చేసి కోడలు మానసను తీసుకురమ్మని చెప్పాడు. దీంతో మల్లేశం తన బైక్‌పై మానస ఇంటికి గురువారం వెళ్లాడు. అప్పటికే అక్కడ మాచర్ల శంకర్‌ తో పాటు మరికొంతమంది నీవు ఎందుకు వచ్చావని అతనిపై దాడి చేశారు. ఈ ఏడాది జనవరి సంక్రాంతి పండగ సమయంలో తన సోదరుడు జగన్‌ అలియాస్‌ జోగన్నను రాజు తీసుకెళ్లి తాగించి చంపేశాడని శంకర్‌ అనుమానం పెంచుకొన్నాడు. మల్లేశంకు ఫోన్‌ చేసి రాజును పిలవాలని లేదంటే చంపేస్తానని శంకర్‌ బెదిరించాడు. దీంతో మల్లేశం రాజుకు ఫోన్‌ చేయించి శుక్రవారం తెల్లవారుజామున పిలిపించారు. అయితే రాజు రాగానే శంకర్‌తోపాటు మరికొంతమంది చంపి శవాన్ని కుంటలో పడేశారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి మామ మల్లేశం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వాహనం అడుగు భాగంలో మంటలు

అప్రమత్తమైన పెట్రోల్‌ బంక్‌ సిబ్బంది ఫైర్‌ గ్యాస్‌తో మంటలు ఆర్పిన వైనం

మద్దూరు(హుస్నాబాద్‌): మండల కేంద్రంలోని హెచ్‌పి పెట్రోల్‌ బంక్‌లో డీజిల్‌ పోసుకుంటున్న టాటా ఏస్‌ వాహనం నుంచి మంటలు చెలరేగాయి. గమనించిన పెట్రోల్‌ బంక్‌ నిర్వాహకులు ఫైర్‌గ్యాస్‌తో మంటలను ఆర్పివేశారు. ఈ సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. రేబర్తి గ్రామానికి చెందిన టాటా ఏస్‌ ట్రాలీ వాహనం పత్తి లోడ్‌తో వచ్చింది. డీజిల్‌ నింపుతున్న క్రమంలో వాహనం కింది నుంచి మంటలు చెలరేగాయి. గమనించిన నిర్వాహకులు వెంటనే మంటలు ఆర్పారు. మంటలను చూసినవారంతా పరుగులు తీశారు. అనంతరం బంక్‌ నిర్వాహకులు మాట్లాడుతూ పెట్రోల్‌ నింపే సమయంలో సెల్‌ఫోన్‌ మాట్లాడకూడదని, ఆ క్రమంలోనే ప్రమాదం సంభవించిందన్నారు.


మంటలను ఆర్పుతున్న సిబ్బంది

మద్యం మత్తులో విద్యుత్‌ స్తంభం ఎక్కి..

- విద్యుదాఘాతంతో యువకుడికి తీవ్రగాయాలు
- ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి
- పోలీసుల వాహన తనిఖీ నేపథ్యంలో హల్‌చల్‌


సాయిరాం మృతదేహం

వెల్దుర్తి (తూప్రాన్‌): మద్యం మత్తులో ఓ యువకుడు విద్యుత్‌ స్తంభం ఎక్కాడు. వివిద్యుదాఘాతంతో తీవ్రగాయాలై కిందపడ్డాడు. ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. ఎస్‌ఐ మధుసూదన్‌గౌడ్‌ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మెదక్‌ జిల్లా చిన్నశంకరంపేట మండలం శంకరాజ్‌ కొండాపూర్‌ గ్రామానికి చెందిన యాట సాయిరాం (24) శుక్రవారం సాయంత్రం వెల్దుర్తి నుంచి తన స్వగ్రామానికి వెళ్తున్నాడు. ఈ క్రమంలోనే ఉప్పులింగాపూర్‌ గ్రామ శివారులో పోలీసులు వాహన తనిఖీలతో పాటు డ్రంకెన్‌ డ్రైవ్‌ టెస్ట్‌ చేస్తున్నారు. ఆ సమయంలో అక్కడకు చేరుకున్న సాయిరాం మద్యం మత్తులో హల్‌చల్‌ చేస్తూ పక్కనే ఉన్న విద్యుత్‌ స్తంభం ఎక్కాడు. గమనించిన పోలీసులు కిందకు దించి అక్కడి నుంచి పంపించారు. అనంతరం యథావిధిగా తనిఖీలు చేస్తున్నారు. కొద్దిసేపటి తర్వాత సాయిరాం మళ్లీ తిరిగొచ్చి పక్కనే ఉన్న విద్యుత్‌ స్తంభంపైకి ఎక్కి తీగలు పట్టుకోవడతో విద్యుదాఘాతంతో కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతడిని తూప్రాన్‌ ప్రభుత్వాస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. అయితే వాహనతనిఖీల సమయంలో సాయిరాం స్కూటీపై వచ్చాడా లేక రోడ్డు పక్కన నిలిపి పోలీసుల దగ్గరకు వచ్చాడా అన్నదానిపై స్పష్టత లేదు.

టవరెక్కడం..భయపెట్టడం

చిన్నశంకరంపేట(మెదక్‌): గత ఏడాది కూడా సాయిరాం ఇదే తరహాలో హల్‌చల్‌ చేశాడు. 2022 ఆగస్టు 27వ తేదీన సాయిరాం చిన్నశంకరంపేట మండల కేంద్రంలో ట్రిపుల్‌రైడ్‌ వెళుతున్నాడు. వాహన తనిఖీలో భాగంగా అతడి వాహనాన్ని ఆపినా, ఆగకుండా వెళ్లాడు. పోలీసులు వెంబడించడంతో బైక్‌ వదిలి విద్యుత్‌ టవర్‌ ఎక్కి హంగామా చేశాడు. వెంటనే పోలీసులు విద్యుత్‌ అధికారులను అప్రమత్తం చేసి కరెంట్‌ సరఫరా నిలిపివేశారు. ఆ తర్వాత సముదాయించి ఇంటికి పంపించారు.


చిన్నశంకరంపేటలో సాయిరాంను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు (ఫైల్‌)

ప్రమాదవశాత్తు ట్రాక్టర్‌ దగ్ధం


వీరారెడ్డిపల్లిలో కాలిపోయిన ట్రాక్టర్‌

దుబ్బాకటౌన్‌: సెల్ఫ్‌ మోటర్‌లో షార్ట్‌సర్క్యూట్‌ సంభవించి ప్రమాదవశాత్తు ట్రాక్టర్‌ దగ్ధమైంది. ఈ సంఘటన రాయపోల్‌ మండలం వీరారెడ్డిపల్లిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన రైతు కాసరాజు మూడేళ్ల క్రితం పొలం పనుల నిమిత్తం ట్రాక్టర్‌ కొనుగోలు చేశాడు. గురువారం సాయంత్రం పొలం దున్ని చెట్టు క్రింద ట్రాక్టర్‌ నిలిపి పశువుల వద్దకు వెళ్లాడు. తిరిగి వచ్చి ట్రాక్టర్‌ను ఇంటికి తీసుకెళ్దామని స్టార్ట్‌ చేయగా సెల్ఫ్‌ మోటర్‌లో ఒక్కసారిగా షార్ట్‌ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. మంటలు వ్యాపించడంతో వాటిని ఆర్పేందుకు రాజు ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ షేక్‌ మహబూబ్‌ తెలిపారు


ఇంటి నుంచి వెళ్లి చెరువులో శవమై..


మోహిన్‌ (ఫైల్‌)

మెదక్‌ మున్సిపాలిటీ: ఇంటి నుంచి వెళ్లిన యువకుడు చెరువులో చెరువులై శవమై కనిపించాడు. వివరాలు ఇలా ఉన్నాయి. మెదక్‌ పట్టణంలోని అజంపురా వీధికి చెందిన మహ్మద్‌ మోహిన్‌(24) ఈనెల 20వ తేదీన ఇంటి నుండి వెళ్లిపోయాడు. దీంతో అతడి కుటుంబీకులు పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో శుక్రవారం పట్టణ శివారులోని గోసముద్రం చెరువులో ఓ గుర్తు తెలియని శవం తేలింది. గొర్రెల కాపరుల ద్వారా విషయం తెలుసుకున్న పట్టణ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. మహమ్మద్‌ మోహిన్‌ కుటుంబీకులకు సమాచారం ఇవ్వగా వారు అక్కడికి చేరుకుని మృతుడు ధరించిన దుస్తుల ఆధారంగా మహ్మద్‌ మోహిన్‌గా గుర్తించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తి అనుమానాస్పద మృతి

- హత్యచేశారని మృతుడి కుటుంబం ఆరోపణ
- నార్సింగ్‌ పోలీస్‌ స్టేషన్‌ ఎదుట ఆందోళన


నార్సింగి పోలీస్‌స్టేషన్‌ ఎదుట ఆందోళన చేస్తున్న మృతుడి కుటుంబసభ్యులు, గ్రామస్తులు

రామాయంపేట(మెదక్‌): నార్సింగి మండలం శేరిపల్లిలో ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతిచెందగా, ఇది హత్యేనని ఆరోపిస్తూ మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు ఆందోళనకు దిగారు. వివరాలు ఇలా ఉన్నాయి. శేరిపల్లి గ్రామానికి చెందిన ములుకల కిష్టయ్య (45) అదే గ్రామంలో నూతనంగా నిర్మించిన ఒక ఇంటికి గురువారం రాత్రి జరిగిన విందుకు వెళ్లాడు. రాత్రి 12 గంటల సమయంలో కొందరు కిష్టయ్యను ఆటోలో తెచ్చారు. మాట్లాడేస్థితిలో లేకపోవడంతో అతడిని ఇంటిలో పడుకోబెట్టి వెళ్లిపోయారు. కుటుంబ సభ్యులు ఉదయం లేచిచూసే సరికి విగతజీవిగా కనిపించాడు. కిష్టయ్య ముక్కు నుంచి రక్తంకారుతుండటం గమనించారు. ఈవిషయం తెలిసి గ్రామస్తులు మృతుడి ఇంటి వద్దకు తరలివచ్చారు. చనిపోయిన కిష్టయ్య మృతదేహాన్ని ఆటోలో తెచ్చారని కుటుంబ సభ్యులు విలపించారు. మృతదేహాన్ని తీసుకెళ్లి రాత్రి విందు జరిగిన ఇంటికి తీసుకెళ్లేందుకు సిద్ధపడగా, సమాచారం అందుకున్న నార్సింగి ఎస్‌ఐ నర్సింలు గ్రామానికి వచ్చి వారిని సముదాయించారు. న్యాయం చేస్తామని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట ఆసుపత్రికి తరలించాలని సూచించారు. మృతుడి కుటుంబ సభ్యులతోపాటు గ్రామస్తులు నార్సింగి వచ్చి పోలీస్‌స్టేషన్‌ వద్ద నిరసన వ్యక్తంచేశారు. ఎస్‌ఐ వారిని సముదాయించి రామాయంపేటకు తీసుకురాగా, వారు సీఐ చంద్రశేఖర్‌రెడ్డితో మాట్లాడారు. సీఐ మృతదేహాన్ని పరిశీలించారు. కిష్టయ్యకు భార్య తిరుపతమ్మ, ఇద్దరు కుమారులున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ నర్సింలు తెలిపారు.